# జన్మభూమి పిలుస్తోంది...

'సున్నపుబట్టీ' అనే కండక్టరు కేకతో బేగ్‌ను సర్దుకొని బస్సు నుండి దిగాను. చుట్టూ కలయజూశాను. ఊరు చాలామారిపోయింది. దగదర్తికి పోవాలంటే బస్సు 11 గంటలకు అని తెలిసింది. అంతసేపు ఎందుకులే అని తిన్నగా నడక ప్రారంభించాను. శ్రీరామనవమినాడు ఖచ్చితంగా బయలుదేరి రావాలని మా బుజ్జన్న ఫోన్ చేస్తే దాదాపు 20 సంవత్సరముల తర్వాత స్వగ్రామం బయలుదేరాను. ఉద్యోగరీత్యా దూరప్రాంతంలో ఉన్న నాకు ఎప్పుడూ శ్రీరామనవమి పండుగకు రావడానికి వీలుపడడం లేదు.

ఉన్నట్టుండి ఏదో చప్పుడయింది. కుందేలు ఒకటి పొదలలో పరుగెత్తుతున్నది. మా ఊరికి, సున్నపుబట్టీకి మధ్య ఉండే ఈ అడవి అంత పెద్దది కాదు. చిన్నప్పుడు హైస్కూలుకు పోతున్నామని చెప్పి పిల్లలమంతా అడవికి రావడం కలేకాయలు, గుంజిపండ్లు, నేరేడుకాయలు కోసి సంచిలో పోసుకొని ఇళ్ళకు బయలుదేరటం, నాకోసం, ఎండలో ఎక్కడున్నాడో అని మా నాన్న గొడుగు వేసుకొని టిఫిన్ కారియర్‌తో ఎదురు రావడం గుర్తుకు వచ్చాయి. ఆ రోజులు వేరు. మరలా తిరిగి వస్తాయా అనుకొంటూ అడవిలో నేను తిరిగిన ప్రదేశాలను గుర్తుకు తెచ్చుకుంటూ ప్రకృతిని ఆస్వాదిస్తూ నడుస్తున్నాను. బాలాయగుంట దగ్గరకు వెళ్ళి నీళ్ళతో సేద తీర్చుకున్నాను. ఒకప్పుడు అడవి జంతువులు ఇక్కడకు వచ్చి దాహం తీర్చుకొనేవట. ఒకప్పుడు నీటిగుంట చుట్టూ పెద్ద చెట్టుండేవి. మేము ఆ చెట్లపైకెక్కి ఆడుకునేవాళ్ళం. నాకు నాలుగు సంవత్సరాల వయసులో ఇక్కడనే చెట్టుపై నుండి ఒక చిరుతపులిని చంపినారని మా నాన్న చెబుతుండేవాడు. ఇప్పుడు అవన్నీ కనుమరుగయ్యాయి. కొద్ది నీళ్ళతో గుంట మాత్రం ఉంది.

ఊరికి [illegible] తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో నిర్మించబడిన విద్యుత్ సబ్‌స్టేషన్, ప్రభుత్వ కార్యాలయాలు కనబడుతున్నాయ్. "స్వామీ! బాగున్నారా? చాలా రోజులకు కనబడుతున్నారు" అనే పలకరింపుతో తల ఎత్తి చూశాను. కొత్తూరులో ఉండే పిచ్చినాయుడుగారు చాలా పెద్దవాడైపోయాడు. కళ్ళు కూడా కన్పించటం లేదు కాబోలు అద్దాలు పెట్టుకొని ఉన్నాడు. కుశల ప్రశ్నలడిగి ప్రక్కనున్నవారితో నా గురించి చెబుతూ పోతున్నాడు.

కొత్తూరు చేరుకున్నాను. వెలుపోడు, తడకలూరులకు పొయ్యే రహదారి చూడాలి. కొత్తగా బస్సు స్టేషన్ నిర్మించినట్లుంది. కొత్త హరిజనవాడలో నూతనంగా నిర్మించబడిన చర్చి, రోడ్డుకు ఇరువైపులా షాపులు. ఊరి స్వరూపమే మారిపోయింది. మండల కేంద్రం అయిన పిమ్మట మా ఊరిలో వచ్చిన ఈ మార్పుకు నా శరీరం తెలీకుండానే పులకించింది.


ఒకప్పుడు కట్టెలకు పోయేవారితో, పొలాలకు వెళ్ళేవారితో ఎప్పుడూ సందడిగా ఉండే ఊరు. ఉదయం 8 గంటలైనా నిద్ర లేవదనిపించింది. గ్రామపంచాయితే ఆఫీసు దాటాను. ఊరు ఎంత మారినప్పటికీ దాని బాగోగులు ఎవ్వరూ పట్టించుకున్నట్లు లేదు.

తూముల మీద ఐదారుగురు కూర్చుని ఏదో చర్చించుకుంటున్నారు. వారిలో నా బాల్య స్నేహితుడు వింజం సుబ్బానాయుడు నన్ను గుర్తించి పలుకరింపు - చిన్ననాటి ముచ్చట్లు మాట్లాడుకున్న పిమ్మట మల్లయ్యగారి మిట్టకు ప్రవేశించాను.

కొ[illegible]

పాతూరును కలిపే ప్రాంతమిది. ఆ ప్రాంతంలో ఉండే మామిడిచెట్లు చుట్టుపక్కల ఎక్కడా లేవు. ఆ మామిడిచెట్ల తోటల వెనుకనే హైస్కూలు. ఇంటర్‌వెల్ అయితే చాలు పిల్లలమంతా మామిడికాయలకు బయలుదేరేవాళ్ళం. కాపలాదార్లు తరుముకోవటం, మాపై హెడ్మాస్టరుకు చెప్పడం, ఆయన మమ్ములను దండించడం గుర్తుకు వచ్చింది. ఇప్పుడు మామిడిచెట్ల స్థానంలో ఇండ్లు నిర్మించారు. ముప్వా సుందరరామానాయుడు మామిడిచెట్లు అంటే చుట్టుపక్కల పేరు. అంత తీపి






తిప్పావఝుల సుబ్రహ్మణ్యం

# భర్తలో భార్య కోరుకునేవి!

సహజంగా భార్య తన భర్త నుంచి ఏమికోరుకుంటుందో చాలా మంది పురుషులు తెలుసుకోవడానికి ప్రయత్నించరు. ఆ విషయాన్ని వారు తెలుసుకొనగలిగితే వైవాహిక జీవితం మరింత ఆనందమయంగా ఉంటుందనడంలో సందేహం లేదు. మీకు కూడా మీ భార్య మీ నుంచి ఏమి కోరుకుంటోందో తెలుసుకోవాలని ఉందా? మరైతే ఆలస్యం దేనికి వెంటనే క్రింద సూచించిన పాయింట్స్ చదవండి.

☞ భర్త తనకు పూర్తి ప్రేమను అందించాలి.

☞ లైంగిక కలయికకు భర్తే ముందుగా తన కోరికను తెలియచేయాలి.

☞ శరీరానికి బదులు తమలోని భావాలకు ప్రాధాన్యతను ఇవ్వాలి.

☞ భార్యకు జబ్బు చేస్తే ఆమెను చీదరించుకోకూడదు.

☞ కిచెన్‌లో త్వరగా పని ముగిస్తే భర్తతో కాసేపు మాట్లాడాలి.

☞ భర్త చేతి నుంచి కాఫీ లేదా టీ అందుకోవాలి.

☞ భర్తతో కలిసి పుట్టింటికి వెళ్ళాలి. అక్కడ భర్త కూడా తన పుట్టింటి వారితో కలిసి మెలిసి ఉండాలి.

☞ భర్త కనీసం తనకు సంబంధించిన చిన్న చిన్న పనులు షూస్, చెప్పులు, సాక్స్ వంటివి వాటి స్థానంలో ఉంచాలి.

☞ షాపింగ్‌కు భర్తతో కలిసి వెళ్ళాలి.



☞ ఏదైనా రొమేంటిక్ ప్రదేశానికి తీసుకువెళ్ళాలి.

☞ ఇతర ఆడవాళ్ళను పట్టించుకోకూడదు.

☞ సర్‌ప్రైజ్ గిఫ్టులు (నగలు, చీరలు) ఇవ్వాలి.

☞ భర్త తన ఆదాయాన్ని దాచకూడదు.

☞ ఆఫీసు టెన్షన్స్ ఇంటికి తీసుకురాకూడదు.

☞ అప్పుడప్పుడూ హోటల్లో భోజనం చేయడానికి వెళ్ళాలి.

☞ భర్త చూడటానికి అందంగా, నీట్‌గా ఉండాలి.

☞ నోటి నుంచి సిగరెట్, ఆల్కహాల్ వాసన రాకూడదు.

☞ పెళ్ళిరోజు, భార్య పుట్టిన రోజు మర్చిపోకూడదు.

☞ నేను ఎలా ఉన్నానని అడగటానికి ముందే భర్త పొడగాలి.

☞ భర్త ఆఫీసు పనితో ఫెవికాల్‌లాగా అతుక్కుపోకూడదు.


**- యం. నాగలక్ష్మి**

మామిడిపండ్లనిచ్చే చెట్టు పరిసరాల్లోనే లేవని అప్పుడు చెప్పుకునేవారు.

దారిలో చాలామంది కనిపిస్తున్నారు. పిల్లలందరూ ఎదిగిపోయారు. వాళ్ళ పోలికలనుబట్టి ఫలానా అబ్బాయి అని పోల్చుకుంటున్నాను. "ఏం తమ్ముడూ! ఇటు చూడు!" అనే ఆప్యాయతానురాగాలతో కూడిన స్వరం వినిపించింది. కంచర్ల రామానాయుడు ఒకప్పుడు గ్రామ మునసబు. కాఫీ తాగి, పాత సంగతులు, మా కుటుంబంలోవారికి గల సాన్నిహిత్యం ముచ్చటించుకొని బయలుదేరాను. మా తండ్రి, పెద్ద తండ్రులంటే ఆయనకు చాలా అభిమానం. వారిని చిన్నాన్నలుగా సంబోధిస్తుండే వాడు. మా కుటుంబాన్ని పొరబాటున ఎవరైనా వేలెత్తి చూపితే సహించేవాడు కాదు.


కోదండరామస్వామి దేవాలయం ప్రక్కనే మా ఇల్లు అరుగుపై కూర్చుని తాళ్ళు పేనుకుంటూ, భక్తి గీతాలు పాడుతూ ఊరిలోనివారందరికీ చిరపరిచితుడయిన పింజం దాశరథ రామానాయుడు అచ్చట కనిపించలేదు. అందరినీ సరదాలు పట్టిస్తూ దీవిస్తూ గ్రామపెద్దగా చెలామణి అయ్యే నాయుడు రూపం మనస్సులో మెదిలింది. నాకు పెళ్ళయిన మూడో రోజు కాబోలు నేను, మా ఆవిడ కలిసి దేవాలయం నుండి ఇంటికి వెళుతున్నాం. "ఏం సుబ్బయ్యా! నా మనుమడు 6 సంవత్సరాలు పూర్తిచేసుకొని రెడీగా ఉన్నాడు. ఆడపిల్లను కని రిజర్వ్ చేసుకో. ఆ తర్వాత అంటే లాభం లేదు" అంటున్న ఆయనను చూసి మా ఆవిడ నివ్వెరపోయింది. మేమంతా ఆయనను 'మామా!' అని పిలిచేవాళ్ళం. మా కుటుంబంతో గలవారి అనుబంధాన్నీ ఆవిడకు తర్వాత వివరించాను.

ఇంట్లో ప్రవేశించిన నాకు అన్న వదినగార్ల పలకరింపులు, పిమ్మట స్నానాది కార్యక్రమాలు ముగించాను. కాఫీ, టిఫిన్ వగైరాల పిమ్మట మాటలలో అన్నగారు ఇటీవల పింజం దశరథరామానాయుడు స్వర్గస్థులయ్యారని తెలపడంతో నాకు ఎంతో ఆత్మీయుడైన వ్యక్తి పోయాడని ఒక్క క్షణం బాధతో హృదయం విలవిలలాడింది. లుంగీ కట్టుకొని ఊళ్ళోకి బయలుదేరాను. నా చిన్ననాటి స్నేహితులందరి వెంట్రుకలు తెల్లబడుతున్నాయి. ఊరు మారినట్లనిపించింది. పూరిల్లు మిద్దెలుగా, పెంకుటిళ్ళుగా మారాయి. తాళ్ళూరు రమణయ్యనాయుడు, వారి తల్లి సుబ్బమ్మగార్ల ఆప్యాయతతో కూడిన పలుకరింపులు, పేకళ్ళ వెంకటరమణయ్య, రామలింగయ్య గారల కుశల ప్రశ్నల అనంతరం, మాలెపాటి రామానాయుడు ఇంటి ముందు గల అరుగుపై కూర్చున్నాను. వారి కుమారులు సుధాకర్, సుబ్బానాయుడు వచ్చి, ఆప్యాయంగా పలుకరించారు. ఇప్పుడు సుబ్బానాయుడు మండల టి.డి.పి. కన్వీనరు అని మాటల సందర్భంలో చెప్పాడు. నా క్లాస్‌మేట్, చిన్ననాటి స్నేహితుడు అయిన రవీంద్రబాబు మద్రాసులో కాంట్రాక్టులు చేస్తున్నాడని, రెండు మూడు రోజుల తర్వాత వస్తాడని వాళ్ళ తమ్ముడి ద్వారా తెలిసింది.



హాస్పిటల్‌లో ఉన్న కర్ల పాళెం రామకృష్ణా రావు గారిని కలిశాను. మనిషి మార లేదు. తల వెంట్రుకలు మాత్రం పూర్తిగా తెల్ల బడ్డాయి. కుశల ప్రశ్నల అనంతరం ఇందుకూరు పేటలో ఉంటూ టీచరుగా రెండు జిల్లా అవార్డులను అందుకొన్నానని పేపరులో చూసి, తాను - గ్రామస్థులు ఎంతో సంబర పడ్డామని అభినందన లను తెలియజేశారు. తర్వాత హరి గోపాల్ మామ ఇంటికి వెళ్ళాను. ఏదో ధ్యాసలో ఉన్నాడు. భుజంపై ఉండే కండువాను లాగాను చూడకుం డానే "ఒరే! ఎప్పుడొచ్చావ్!" అని పరంపరంగా కుశల ప్రశ్నలను కురిపించారు! వారిది ఒకప్పుడు గొప్ప కుటుంబం. వారింటిపేరు చీమలమర్రి. మాటల సందర్భంలో ఒకసారి నెల్లూరు చిన్న బజారులో పోతున్నప్పుడు తెలీ కుండా నేను ఆయన భుజం మీది కండువా తీయడం ఆయన పట్టించుకోకుండా పోవడం, సాయంత్రం ఆ కొత్త కండువా నేను వాళ్ళ ఇంట్లో చేర్చడం లాంటి విషయాలను గుర్తుకు తెచ్చాడు. వృత్తి రీత్యా వేరే ఊరిలో గౌరవించబడుతున్నా, వీరి ఆప్యాయతా అనురాగాలు నన్ను కదిలించి వేశాయి. అందుకనే కాబోలు 'నీ ఊరు నీకేమి ఇచ్చిందని కాదు. నీవు నీ ఊరికి ఏమిచ్చావ్" అని ఆలోచించమంటారు ఒక మహానుభావుడు.

సాయంత్రం నా స్నేహితునితో కలిసి వాహ్యాళికి బయలుదేరాను. తాటి చెట్టెక్కి, ముంజెలు తెచ్చి నాకిచ్చి తినమన్నాడు. తిని పైడేరు వాగులో ప్రవహించే నీళ్ళతో ముఖం కడుక్కున్నాను. పక్కన గల ఇసుకపై కూర్చు న్నాను. చిన్నప్పుడు స్నేహితులతో కలిసి చెడుగుడు పోటీలు, వాగులో ఈతాడడం లాంటి సన్నివేశాలు గుర్తుకు వచ్చాయి. పక్కనే గల చెరువులో ఈత కొడుతూ నేను పడిపోవడం, నేను ఇంటికి చేరే లోపే మా నాన్నగారికి సంగతి తెలియడం, నన్ను కేకలేయటం స్ఫురణకు వస్తున్నాయ్. దూరంగా శ్మశానం. వెంటనే అమ్మా-నాన్న గుర్తుకు వచ్చారు. జీవితాంతం ఆ గ్రామంలోనే టీచరుగా సేవచేసి, తన కుటుంబాన్నే గాక, గ్రామాభివృద్ధికి నిరం తరం పాటుపడిన నాన్న, వారి సహధర్మచారిణిగా సక్రమంగా బాధ్యతలు నిర్వహించి ముత్తైదువుగా ప్రాణా లను విడిచిన అమ్మ గుర్తుకు వచ్చారు.




ఎందుకనో కొద్దిసేపు ఇసుకలో పడుకోవాలని పించింది. కన్నతల్లి ఒడిలో సేద తీర్చుకొన్నట్లుగా ఫీలయ్యాను.

రాత్రి శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయంలో ప్రదక్షిణలు చేస్తుంటే అనేక దేవాలయాలను దర్శించిన నాకు "నా ఊరిదేవుడు" అన్న భావనతో నా హృదయం భక్తిభావంతో పులకించింది. 'హరిజనవాడ నుండి ఇద్దరు నీ కోసం వచ్చారు' అని మా అన్న కూతురు పిలిచింది. ఈ ఊరిలో ఇన్నేళ్ళ పిమ్మట నా కోసం వచ్చేవారు ఎవరయి ఉంటారని అనుకొంటూ వెళ్ళాను. నా దగ్గర చదువుకున్న పిల్లలు. వారు జూపూడి పాపయ్య కుమారులని పోల్చుకున్నాను. ఉదయం దారిలో నన్ను గమనించారట. చూసి పోదామని వచ్చారట. వారి అభిమానానికి చలించిపోయాను. వారికి నేను చేసిందేమీ లేదు. టీచరుగా వారికి ఒక సంవత్సరం పాటు విద్యనందించాను. ఉత్సవ విగ్రహాల ఊరేగింపు. రికార్డు డ్యాన్సులతో ఆ రాత్రంతా సందడి. భోజనాల పిమ్మట పెరట్లో ఉండే వేపచెట్టు కింద మంచం వేసుకొని పడుకున్నాను. మా పెద తండ్రి నాటిన వేపచెట్టు ఇది. ఎంతో అపురూపంగా పెంచేవారు. ఇప్పుడు ఈ చెట్టుకింద వీచే గాలి ఎంత ఆహ్లాదంగా ఉంది. చిన్ననాటి తిరునాళ్ళ సందడిని తల్చు కుంటూ నిద్రపోయాను. ఉదయాన్నే మా అన్న కుమారుడు రామచంద్ర, పిన్ని ఇందుకూరు పేట నుండి ఫోన్ చేసిందని, నన్ను త్వరగా బయలు దేరి రమ్మందని సమాచారమందించాడు.

ఊరి నుండి బయలుదేరేటప్పుడు నాకు చిన్ననాడు చదివిన హైస్కూలును చూడాలనిపిం చింది. మేము చదివే రోజుల్లో కేవలం రెండు వసారాలుండేవి. అందులోనే మా చదువులు. మా ఉపాధ్యాయులు కొందరు నెల్లూరులోనూ, బస్సులలోనూ కనిపించి పలకరిస్తుంటారు.

కొత్తగా కట్టబడిన బిల్డింగ్‌లో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేశారట. సరస్వతీ విగ్రహం నెలకొ ల్పారు. వాచ్‌మేన్ మాత్రం ఏమీ మారలేదు. నాకంటే వాడు 2 సంవత్స రాలు చిన్న. వాడి తండ్రి తదనం తరం వాడికి ఈ ఉద్యోగ మిచ్చారని చెప్పాడు. ఆ దారిలో పొలాలకు పోతున్న నా మిత్రులు తమ్మి శెట్టి, రంతుల్లా కని పించారు. వాళ్ళ జీవితాలు, సమ స్యలు

## అమీషా క్యా ఏ సచ్ హై?



*'నానీ' హీరోయిన్ అమీషాపటేల్ మరీ ఆశబోతని బాలీవుడ్ బోగట్టా! ఎందుకలా? అని ఆరా తీస్తే ఓ చాట భారతాన్నే చెప్పుకొచ్చారు హిందీ జనాలు. హిందీ సినీ నిర్మాత బంటీవాలియాతో అమీషా చెట్టాపట్టాలేసుకు తిరిగిన సమయంలో ఆయన తల్లి, అమీషా ఇంటికొచ్చినప్పుడు కొన్ని బంగారు గాజులు వేసుకొమ్మని ఇచ్చిందట. కానీ ఆ తరువాత ఆ విషయం మరచిపోయిందట. ఇప్పుడేమో బంటి మాట వింటేనే మంటెత్తి పోతోంది అమీషా. బంటి విషయం అడిగిన విలేఖరితో 'ఛీ! అతనంటేనే నాకు మంట. అతని గాలి తగిలినా నాకు అసహ్యమే!' అని చీదరించుకుందట. ఈ విషయం విన్న బంటి తల్లి 'మరి మా బంగారు గాజులు అసహ్యం అనిపించటం లేదా?' అని విరుచుకుపడిందట.*

## బ్రిటన్‌లో డాక్టర్ల కొరత

బ్రిటన్‌లో 'రాష్ట్రీయ ఆరోగ్య సేవాసంస్థ'లో 30 వేల మంది వైద్యులు పని చేస్తున్నారు. అందులో 5,000 మంది భారతీయులు వున్నారు. వీరిలో 3,200 మంది వైద్యులు 2007లో రిటైర్ అవుతారు. ఇందువల్ల బ్రిటన్‌లో ఆందోళన ఎక్కువైంది. భారతీయ వైద్యులపై అక్కడి ప్రజలకు నమ్మకం ఎక్కువ. భారతీయ వైద్యులు బ్రిటన్ వైద్యులతో పోల్చుకుంటే అక్కడి ప్రజలకు ఎటువంటి సహాయాన్ని అందించడానికైనా వెనుకాడరు. బ్రిటీష్ గవర్నమెంట్ వైద్యులుగా భారతదేశానికి చెందిన అభ్యర్థులు తమకు అప్లై చేయాలని ఆ ప్రభుత్వం కోరింది. అంతేకాదు ఈ విషయమై ఇండియన్ గవర్నమెంట్‌తో బ్రిటీష్ గవర్నమెంట్ ఓ ఒప్పందాన్ని కూడా కుదుర్చుకుంది. దానికి అనుగుణంగానే ఇండియన్ డాక్టర్లను బ్రిటన్ ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. **- ఎన్.ఎల్.బి**

పాత రోజుల ముచ్చట్లు తలచుకుంటున్నాం.

వెలుపోడు బస్సు ఊరిలోనికి వెళ్లిందని, త్వరగా వస్తుందని వాచ్‌మేన్ చెప్పడంతో వారి నుండి వీడ్కోలు తీసుకొని రోడ్డుమీదకొచ్చాను. బస్సు ఎక్కేటప్పుడు గ్రామాన్ని తనివితీరా చూడాలనిపించింది. కండక్టరుకు టిక్కెట్టు ధర చెల్లించి, సీట్లో కూర్చున్నాను. హఠాత్తుగా నాకు ఒకాలోచన స్ఫురించింది. పదవీ విరమణ పిమ్మట వచ్చే సొమ్ములో ఇరవై వేల రూపాయలను హైస్కూలుకు విరాళమొసగి, దానిపై వచ్చే వడ్డీని ప్రతి ఏడాది మా తండ్రిగారి పేరుతో మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూపేణా ఇచ్చే ఏర్పాటు చేసి, ఉడతా భక్తిగా నా కన్నభూమి ఋణం కొంత తీర్చుకోవాలనిపించింది. నన్ను ఉత్తమ ఉపాధ్యాయునిగా రాణించడానికి జన్మనిచ్చిన స్వగ్రామానికి మధ్యతరగతి కుటుంబీకుడుగా నేను చేయగలిగిన సహాయమిదే -

(ఇందుకూరుపేట మాజీ సర్పంచ్ శ్రీ సూదలగుంట వెంకటరమణయ్య నాయుడు గారు మా అమ్మాయి లక్ష్మీనాగస్వాతి పాడిన "జన్మభూమి.. పిలుస్తోంది" పాటకు స్పందించి నేను పనిచేసిన పాఠశాల అభివృద్ధికి గాను తన వంతుగా సుమారు డెబ్బది వేల రూపాయలను విరాళమొసగినాడు. వారి స్ఫూర్తియే నా ఈ కథా రచనకు ప్రోత్సాహం.)

*

